www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

నన్నయ వాణి

An in-house Weekly Newsletter
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్
Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ
పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 సంచిక : 51 18-09-2023 పుటలు : 4

అంబరాన్నంటిన అద్విక టెక్ ఫెస్టివల్ సంబరాలు

నన్నయ యూనివర్సిటీలో ఘనంగా ప్రారభమైన అద్విక 23

టెక్ ఫెస్ట్‌కు హాజరైన 1200 మంది విద్యార్థులు - ఆకట్టుకున్న ఫ్లాష్ మాబ్ డాన్స్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో అద్విక 23 యూనివర్సిటీ టెక్నికల్ ఫెస్టివల్ ప్రోగ్రామ్ ను ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల అద్విక 23 ప్రోగ్రామ్ ను గురువారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో ప్రారంభించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని మరియు విశ్వవిద్యాలయ ప్రాంగణాల నుండి సుమారు 1200 మంది విద్యార్థులు అద్విక టెక్ ఫెస్ట్ కు హాజరయ్యారు. అద్విక ప్రోగ్రామ్ కు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు కన్వీనర్ గా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి.లక్ష్మీ కోకన్వీనర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంచడానికి ఇటువంటి ఫెస్టివల్స్ దోహదపడతాయని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుంటున్నారని, ఇంజనీరింగ్ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రపంచ దేశాల్లో యువత ఎక్కువగా ఉన్న దేశం భారతదేశమని, ఈ అమృత కాలంలో యువత అద్భుతాలను సృష్టించాలని చెప్పారు. టెక్నాలజీ సమర్థవంతంగా ఉపయోగించుకుంటే ఉన్నత స్థానాలకు చేరుకుంటామని అన్నారు. సెల్ ఫోన్ తో యువత ఎక్కువగా కాలాన్ని వృధా చేస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లోను టెక్నాలజీ అధికంగా ఉందని, వైద్య రంగంలో కొన్ని విషయాలు ఉదాహరించారు. శిల మీరే, శిల్పి మీరే, శిల్పం మీరే అంటూ విద్యార్థులను ఆలోచింపజేసారు. ఇంజనీరింగ్ లోని నాలుగు సంవత్సరాలు పట్టుదలతో చదివితే తరువాత నాలుగు దశాబ్దాలు ఉన్నతంగా జీవించవచ్చునన్నారు. విద్యార్థులు గురువులను మించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులందరికీ అద్విక 23 టెక్నికల్ ఫెస్టివల్ శుభాకాంక్షలను తెలియజేసారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్ వంటి గొప్ప ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన ఎక్కువ మంది ఉన్నతాధికారులు ఇంజనీరింగ్ నేపథ్యంలో వచ్చినవారేనని అన్నారు. యూనివర్సిటీలో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించిన కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అధ్యాపక బృందాన్ని అభినందించారు. తరువాత డా.జి.వెంకట్రావు, డా.కె.నవీన్ కుమార్ ల బృందం రచించిన అడ్వాన్సెస్ ఇన్ మ్యాథమెటికల్ ఫిజికల్ అండ్ కెమికల్ సైన్సెస్ పాఠ్య పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. అద్విక నిర్వహకులు అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. అనంతరం పేపర్ ప్రెజెంటేషన్స్, పోస్టర్ ప్రెజెంటేషన్స్, టెక్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, షర్ట్ ఫిల్మ్ మేకింగ్, ప్రెజెంటేషన్ ఆఫ్ ఐడియా విత్ వర్కింగ్ హైపోథిసిస్ డిబిట్ వంటి సాంకేతిక పోటీలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనపరిచారు. సాయంత్రం యూనివర్సిటీ బాస్కెట్ బాల్ కోర్టులో యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్ మాబ్ డాన్స్ అందరినీ ఆకట్టుకుంది. విశ్వవిద్యాలయ ప్రాంగణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ డా.పి.వెంకటేశ్వరరావు, కోకన్వీనర్ మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సు కోఆర్డినేటర్ బి.లక్ష్మీ, ఈఐఈ కోర్సు కోఆర్డినేటర్ జె.హనుమంతు, ఈసిఈ కోర్సు కోఆర్డినేటర్ బి.సుధాకిరణ్, సివిల్ ఇంజనీరింగ్ కోర్సు కోఆర్డినేటర్ సిహెచ్.శ్రీవర్మ, ఎస్.అండ్ హెచ్ కోర్సు కోఆర్డినేటర్ డా.జి.కీర్తిమరిట, ఆంధ్ర విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ విభాగం ఆచార్య విజయమోహన్, డైరెక్టర్ డా.పల్లవి మరియు విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ADIKAVI NANNAYA UNIVERSITY
COLLEGE OF ENGINEERING
ADVIKA'23



చిన్న చిన్న కళ్ళు... సూక్ష్మ గ్రహణ శక్తిని కలిగి ఉండాలని,చాటల్లాంటి చెవులు... ఏది మంచో ఏది చెడో గమనించుకుని చెడును వదిలి పెట్టాలని,బుద్ధిగా విద్యాధ్యయనం చేసి,ఉద్యోగ సిద్ధిని పొందాలని గణపతి మనకిచ్చే సందేశం. సంస్కారాన్ని పొందిన అనింద్యుడు అనే మూషికం అంతర్గత సంస్కారాన్ని పెంపొందించుకోవాలని సూచిస్తుంది.21 పత్రాలు ఔషధ గుణాన్ని కలిగి ఉన్నాయి కాబట్టి ఆరోగ్య విషయమై వాటిపట్ల అవగాహనను కలిగి ఉండమని.... వినాయకచవితి మనకిచ్చే సందేశాలు.

శుభాకాంక్షలతో....

- నన్నయవాణి

మంచిమాట



మూర్ఖులతో
వాదించడం
మృతదేహానికి
వైద్యం చేయడం
లాంటిదే
వైద్యానికి శవం
ఎలా అయితే
స్పందించదో
మూర్ఖులు
కూడా అంతే
చెప్పేది వినరు

సంపాదకీయం



సద్విమర్శ

మంచి రచనను చదవటం,చదివి ఆస్వాదించి ఆనందించటం ఒక యోగం.ఆ అనుభూతిని, ఆ పుస్తకంలోని విషయాలను ఒక సమీక్షగానో, వ్యాసంగానో రాయటం, ముద్రణలో ఉంచటం అందరికీ సాధ్యమయ్యే పనికాదు. సాహిత్యాధ్యయనం అనే మాటకు ఆకాశమంత వైశాల్యం, సముద్రమంత లోతు ఉంది. సాహిత్యం, సంగీతం, శిల్పం, చిత్రలేఖనం వంటి లలిత కళల్లో సొగసుల్ని, అంతరార్థాలని అర్థం చేసుకున్న వారే నిజమైన చదువరులు. ఒక రచనలోని సౌందర్యాతిశయం, అనుభవించగల భావుకుడైన రసజ్ఞుడు ఒక్కడు దొరికినా కవి సంతోషిస్తాడు.తన శ్రమకు ఫలితం దక్కిందని ఆనందిస్తాడు. జీవితం సఫలమైందని తృప్తి చెందుతాడు.

జీవితం అందరికీ ఒకటే కదా. అయితే దానిని దర్శించే తీరులో, జీవించే తీరులో కవికీ, సామాన్యులకి తేడా ఉంది.కవుల అనుభవాలు,కలలు, వివేచనలు మనల్ని పరిణితి చెందిన విశ్వ నరులుగా మలచటానికి కావలసిన అధ్యయనసారం వారి కవిత్వం నిండా ఉంటుంది. విశ్వ శ్రేయస్సు కవిత్వం యొక్క పరమావధి.

అందమైన ప్రకృతిని చూసినప్పుడే కాకుండా, దుర్భరమైన పరిస్థితుల్లో బ్రతికే సాటిమనుషుల జీవన చిత్రలను చూసినప్పుడు కూడా కవి మనసు తాదాత్మ్యంతో ప్రతిస్పందిస్తుంది. కవిత్వం పాఠకుల్ని స్పృశించగలిగినప్పుడు పాఠకుడు కూడా అనంతర కవితా సృష్టికి బీజప్రాయుడౌతాడు.తిలక్ చెప్పినట్లు కవిత్వం అంతరాంతర జ్యోతిస్సీమల్ని బహిర్గతం చేయాలి. అందులో భావితరాల భవిష్యత్తుకు కవులు, రచయితలు నిర్వర్తించవలసిన గురుతర బాధ్యత కూడా ఒక భాగమై ఉంది.

హెన్రీ ఎబీ అమెరికన్ పోయెట్ %ఔష్టష్ ణశీ ఔవ ్రాశ్రీఖత్%.... కవితలో మనం ఒక మొక్కను నాటుతున్నామంటే.... పువ్వులు, ఆకులు,కాయలు అని మాత్రమే అర్థం కాదు... తుపానులను ఎదుర్కొనే శక్తి గల చెక్కలతో నిర్మాణమైన ఓడని నాటుతున్నాం... తలుపుల్ని,గుమ్మాల్నీ, వాసాల్నీ వాటితో నిర్మాణం అయ్యే ఇంటిని,దాని క్రింద సేదతీరే నీడని నాటుతున్నాం... ఇంకా ఎన్నో వస్తువుల్ని నాటుతున్నాం.... ఇలా సాగుతుంది ఆ కవిత. నిజమే! ఒక కవితను కవి పాఠకుల హృదయాల్లో నాటుతున్నాడంటే కవి సున్నితమైన స్పందనను, కన్నీళ్ళని, బాధల్ని, సంతోష విచారాల్ని, సమస్యల్ని, అవగాహనని, పరిష్కారాలని, సంస్కారాన్ని,వైరుధ్యాన్ని, వ్యక్తిత్వాన్ని నాటుతున్నాడని అర్థం.అంతేకాదు తాను చేదుకున్న అనుభవాల్ని, ఒక జాతి సంస్కృతిని, వారసత్వాన్ని, వివేచనని, కల్పనని, మానవాళి మహోన్నత ఆశయాలని, అపూర్వమైన కలల్ని, పరిణితి చెందిన మనిషిని, విశ్వనరుణ్ణి నాటుతున్నట్టు లెక్క. వాటిని విపులీకరించి విశ్లేషించే వ్యాసకర్త ఎప్పటికీ అవసరమే.

కవుల్లో ఉండే తాత్త్విక చింతన వారి కవితా అభివ్యక్తిలో ప్రతిబింబిస్తుంది. అది పట్టుకుని విశ్లేషణ చేసే సద్విమర్శకుడు సాహిత్య లోకానికి చాలా అవసరం.

ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ సెలక్షన్స్‌కు విశేష స్పందన

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్ ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ సెలక్షన్స్ ను నిర్వహించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నుండి 250 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఈ ఎంపికలకు హాజరై తమ ప్రతిభను కనపరిచారు. బుధవారం యూనివర్సిటీలో జరిగిన వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్ ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ సెలక్షన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఎన్.ఎస్.ఎస్. ద్వారా విద్యార్థుల్లో సేవదృక్పథం, క్రమశిక్షణ, విలువలు, సమాజం పట్ల అవగాహన వంటివి అలవాటవుతాయన్నారు. వివిధ స్థాయిల్లో జరిగే ఎంపికలలో విద్యార్థులు ప్రతిభ కనపరచి 2024 జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే కార్యక్రమంలో నన్నయ విశ్వవిద్యాలయ ఔన్నత్యానికి చిహ్నాలుగా నిలవాలన్నారు. విద్యతో పాటు సమాజహితమైన కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలని, నైపుణ్యాలను పెంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేసారు. పిల్లల ఉన్నతిని ఆకాంక్షించే తల్లిదండ్రులను అభినందిస్తూ వారికి సహకారులుగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఎన్.ఎస్.ఎస్ రీజినల్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ ఈ క్యాంప్ లో ప్రతిభ కనపరచిన విద్యార్థులను ప్రి ఆర్డీ క్యాంప్ కు ఎంపిక చేస్తామని, దానిలో ప్రతిభావంతులైనవారిని ఢిల్లీ క్యాంప్ కు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ ఏడాది ప్రి ఆర్డీ క్యాంప్ సెలక్షన్స్ ను విజయవాడలో నిర్వహిస్తున్నామని, ఆరు రాష్ట్రాల నుండి విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడానికి హైట్, రన్నింగ్ రేస్, మార్చ్ పాస్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఇతర టేలెంట్ లపై పట్టును పరిశీలించడానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.

13.09.2023
Prof. K. PADMA RAJU
VICE - CHANCELLOR
ADIKAVI NANNAYA UNIVERSITY
SRI. M. RAMA KRISHNA
REGIONAL DIRECTOR OF NSS
GOVT. OF INDIA
Prof. G. SUDHAKAR
REGISTRAR
ADIKAVI NANNAYA UNIVERSITY
CONDUCTED BY:
ADIKAVI NANNAYA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME CELL
VENUE : CONVENTION CENTRE, 8.00 AM
ADIKAVI NANNAYA UNIVERSITY
ఎన్.ఎస్.ఎస్ సెలక్షన్స్ లో మాట్లాడుతున్న వీసీ పద్మరాజు

వెస్ట్ జోన్ ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ సెలక్షన్స్ లో రన్నింగ్ రేస్

నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్ ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ సెలక్షన్స్ కు మహిళా విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చిందని చెప్పారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, సేవా దృక్పథాన్ని పెంపొందిస్తున్న వీసీ ఆచార్య కె.పద్మరాజును అభినందించారు. అనంతరం అతిథులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.శ్రీరమేష్, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసు సూపరింటెండెంట్ సంజయ్, డా.ఎం.గోపాలకృష్ణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

దూరదర్శన్ నాట్య పోటీలలో ప్రతిభకనబరచిన శ్రీరాజరాజేశ్వరిదేవి

అభినందించిన వీసీ ఆచార్య కె.పద్మరాజు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యావిభాగంలో సహాయాచార్యులుగా పని చేస్తున్న కడలి శ్రీరాజరాజేశ్వరిదేవి దూరదర్శన్ నిర్వహించిన కూచిపూడి బి గ్రేడ్ కు ఎంపికయ్యారు. యూనివర్సిటీలో వీసీ ఆచార్య కె.పద్మరాజు శ్రీరాజరాజేశ్వరిదేవికి సర్టిఫికెట్టును అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వీసీ వివరాలను తెలియజేస్తూ ప్రసారభారతి బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, దూరదర్శన్ వారు హైదరాబాద్ దూరదర్శన్ స్టూడియోలో నిర్వహించిన ఆడిషన్ లో నన్నయ అధ్యాపకురాలు కడలి శ్రీరాజరాజేశ్వరిదేవి నాట్యంలో ప్రతిభ కనపరచి బి గ్రేడ్ ను కైవసం చేసుకున్నారని చెప్పారు. నన్నయ విశ్వవిద్యాలయం ద్యాకళాశాల అధ్యాపకురాలుగా పనిచేస్తూ కూచిపూడి డిప్లొమా కోర్సు కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నారని, నన్నయ భారతికి ఫ్యాకల్టీ అసోసియేట్ గా సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రతిభావంతురాలైన నాట్య గురువు శ్రీరాజరాజేశ్వరిదేవితో కూచిపూడి డిప్లొమా కోర్సు నన్నయలో విజయవంతంగా నడుస్తుందని, దీనిని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. దాదాపు దశాబ్దకాలం తరువాత నిర్వహించిన నాట్యకళాకారుల గ్రేడ్ లలో శ్రీరాజరాజేశ్వరిదేవికి బి గ్రేడ్ రావడం అభినందనీయమని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విద్యావిభాగ అధ్యాపకులు,గ్రంథాలయ సిబ్బంది రాజేశ్వరిదేవిని అభినందించారు.

SUCCESSION LIST OF VICE CHANCELLORS
S.NO.
NAME
PERIOD
1. Prof. K. NIRUPA RA
2. Prof. P. GEORGE
3. Prof. M. MUTYALU
4. Prof. P. SURESH VA
5. Prof. M. JAGANNA
6. Prof. G.V.R.
.2006 - 03.11.2009
.2012 - 18.04.2015
.12.2015 - 01.12.2018
.07.2019 - 08.01.2020
.09.01.2020 - 07.01.2023
08.01.2023 - 10.05.2023
.06.2023 -

అద్వికటెక్ ఫెస్టివల్ విజయవంతం

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న అతిథులు

15.09.23 (మీడియాసెల్)
ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో నిర్వహించిన అద్విక 23 యూనివర్సిటీ టెక్నికల్ ఫెస్టివల్ ప్రోగ్రామ్స్ విజయవంతంగా ముగిశాయి. శుక్రవారం ఆయా కళాశాలల నుండి హాజరైన విద్యార్థులు పేపర్ ప్రేజెంటేషన్స్, పోస్టర్ ప్రేజెంటేషన్స్, టెక్ క్విజ్, ప్రొజెక్ట్ ఎక్స్పో, షర్ట్ ఫిల్మ్ మేకింగ్, ప్రెజెంటేషన్ ఆఫ్ ఐడియా విత్ వర్కింగ్ హైపోథిసిస్ డిబిట్ వంటి సాంకేతిక పోటీలలో చురుగ్గా పాల్గొన్నారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ముగింపు సమావేశానికి వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్,గౌరవ ఆచార్యులు కె.వి.రావు, ఎస్.వి.ఎల్.నరసింహం, పి.రామకృష్ణ హాజరై మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అద్విక కార్యక్రమం ద్వారా రెండు రోజులు పండుగ వాతావరణం నెలకొందని చెప్పారు. ఇంజనీర్స్ డే సందర్భంగా అద్విక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ బృందాన్ని అభినందించారు. విశ్వవిద్యాలయ ప్రాగణంతో పాటు ఆయా కళాశాలల నుండి హాజరైన విద్యార్థులంతా ఎంతో చక్కగా అన్ని కార్యక్రమాల్లో ప్రతిభకనపరిచారని తెలిపారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డెల్టా సృష్టికర్త సర్ ఆర్థర్ కాటన్ వంటి గొప్ప ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకుని గొప్ప ఇంజనీర్లుగా ఎదగాలని వీసీ సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వారు నిర్వహించిన అద్విక 23 విజయవంతం అయిందని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు వినూత్న కార్యక్రమాలను, ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారని చెప్పారు. కన్వీనర్, ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలల నుండి విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. ఆయా కళాశాలలతో పాటు ప్రాంగణ కళాశాలల నుండి 1200 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. వీసీ, రిజిస్ట్రార్ సహకారంతో అద్విక 23 ప్రోగ్రామ్ ను విజయవంతం చేసామని ధన్యవాదాలు తెలియజేసారు. ఫుడ్ టెక్నాలజీ గౌరవ ఆచార్యులు పి. రామకృష్ణ మాట్లాడుతూ ఫుడ్ టెక్నాలజీలో ప్రతి ఇంట్లో అమ్మ మొదటి స్థానంలో ఉంటుందన్నారు. అమ్మ పాల నుండి తులసి నీరు వరకు అన్ని ఫుడ్ ఇంజనీర్ నేపథ్యాన్ని తెలియజేస్తున్నాయని అన్నారు. లైఫ్ కి షార్ట్ కట్స్ ఉండవని కష్టపడితేనే ఫలితాలు వస్తాయని తెలియజేసారు. అనుబంధ ఆచార్యులు ఎస్.వి.ఎల్.నరసింహం మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య రాజమండ్రి బ్రిడ్జి పై రైలులో ప్రయాణం చేస్తూ బ్రిడ్జి సమస్యను గుర్తించారని తెలిపారు. సర్ ఆర్థర్ కాటన్ కళ్ళతో చూసి పొడవు, వెడల్పు, ఎత్తులను చెప్పేవారని, గొప్ప ఇంజనీర్లు అన్ని ఇంజనీరింగ్ దృష్టిలో చూసేవారని చెప్పారు. విద్యార్థులంతా వినూత్న ఆలోచనలతో విలువలను పెంచుకోవాలని తెలియజేసారు. విద్యార్థులంతా ఆరోగ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత ఉద్యోగస్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గౌరవ ఆచార్యులు కె.వి.రావు మాట్లాడుతూ విద్యార్థులందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలను తెలియజేసారు. ఇంజనీరింగ్ రంగంలో వచ్చిన మార్పును వివరిస్తూ వాటిని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలన్నారు. తరువాత వివిధ పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు సర్టిఫికెట్టులను అందజేసి అభినందించారు. అద్విక నిర్వాహకులు అతిథులను, స్పాన్సర్లను సన్మానించి జ్ఞాపికలతో అభినందించారు. అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డా.పి.వెంకటేశ్వరరావు, కోకన్వీనర్ బి.లక్ష్మి, అడ్వైజరీ కమిటీ మెంబర్స్ పి.సురేష్ వర్మ, వి.పెర్సిస్, ఎం.కమలకుమారి, బి.కెజియారాణి,డి.లత మరియు ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ కె.శ్రీహర్ష, కె.దుర్గారావు, సిహెచ్.శివరామ్,జె.హనుమంతు, బి.సుధాకిరణ్, జి.కీర్తిమరిట మరియు స్టూడెంట్ కోఆర్డినేటర్స్, స్పాన్సర్స్ పాల్గొన్నారు.

కరెంట్ అఫైర్స్



1) వార్తల్లో కనిపించిన 'ఆపరేషన్ ముస్కాన్' ఏ నగరంలో అమలు చేయబడింది (MUMBAI) తప్పిపోయిన పిల్లలను కనుగొనడం మరియు వారిని రక్షించడం మరియు పునరావాసం కల్పించడం దీని లక్ష్యం)

2)భారతదేశంలో ఏ రోజును 'జాతీయ అంతరిక్ష దినోత్సవం'గా కేబినెట్ ప్రకటించింది... (ఆగష్టు 23)

3)భారతదేశపు మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) పాఠశాలను ఏ రాష్ట్రం/UT ప్రారంభించింది... (కేరళ)

4)సోలార్ మిషన్ ఆదిత్య-ఎల్1ని ట్రాక్ చేయడంలో భారతదేశానికి ఏ అంతరిక్ష సంస్థ సహాయం చేస్తుంది... (యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ)

5) MSME ఎగుమతిదారుల కోసం సరిహద్దు లాజిస్టిక్‌లను సరళీకృతం చేయడానికి ఇండియా పోస్ట్‌తో ఏ కంపెనీ ఒప్పందం కుదుర్చుకుంది.... (AMAZON)

NEWS
సాధన
(పోటీ పరీక్షలకు..)

4)G-20 సమ్మిట్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా భారతదేశం ఏ దేశం నుండి ఖర్జూర చెట్టును దిగుమతి చేసుకుంది....(సౌదీ అరేబియా)

5)దేశవ్యాప్తంగా అబార్షన్ చేయడాన్ని ఏ దేశ అత్యున్నత న్యాయస్థానం నేరంగా పరిగణించింది...(MEXICO)

6) NPCI భాగస్వామ్యంతో భారతదేశపు మొట్టమొదటి UPI-ATMను ఏ కంపెనీ పరిచయం చేసింది...(హిటాN)

7)వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి విండో 'వేగంగా మూసివేయబడుతోంది' అని ఏ సంస్థ నివేదిక పేర్కొంది....(ఐక్యరాజ్యసమితి)

8) US ఓపెన్ డబుల్స్ ఫైనల్‌లో రన్నర్స్ ట్రోఫీని గెలుచుకున్న భారతీయ టెన్నిస్ ఆటగాడు ఎవరు....(రోహన్ బోపన్న)

9)భారతదేశం ఇటీవల ఏ దేశంతో ఏర్పాటు చేసిన వ్యూహాత్మక భాగస్వామ్య మండలి (SPC) సమావేశాన్ని నిర్వహించింది....(సౌదీ అరేబియా)

10)'ఫ్లయింగ్ తాజ్ మహల్' అనేది ఏ దేశ ప్రధాని విమానానికి మారుపేరు....(కెనడా)

11) G-20 సమ్మిట్‌లో నాయకులకు బహుమతులు అందించిన అరకు కాఫీ ఏ రాష్ట్రానికి చెందినది.... (ఆంధ్రప్రదేశ్)

12)ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (IOM) డేటా ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన భూ వలస మార్గం ఏది....(US-మెక్సికో సరిహద్దు)

13)ఇటీవల వార్తల్లో నిలిచిన సత్కోసియా టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది....(ఒడిషా)

14)భారత్ డ్రోన్ శక్తి 2023'కి హోస్ట్‌గా ఉన్న నగరం ఏది....(ఘజియాబాద్)

15)సెప్టెంబర్ 2023 నాటికి ఆఫ్‌లైన్ మోడ్‌లో చిన్న విలువ కలిగిన డిజిటల్ చెల్లింపుల లావాదేవీ పరిమితి ఎంత...?500

16)చంద్రయాన్-3 మిషన్ యొక్క ప్రజ్ఞాన్ రోవర్, చంద్రుని ఉపరితలంపై ఏ మూలకం ఉనికిని నిర్ధారించింది....(సల్ఫర్)

17)వార్తల్లో కనిపించిన గాబన్ ఏ ప్రాంతంలో ఉంది...(ఆఫ్రికా)

18)ఏ దేశం తన రాజ్యాంగంలో దేశంలోని మూలవాసులను గుర్తించడానికి ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించనుంది.... (ఆస్ట్రేలియా)

19) 2023 రామన్ మెగసెసే అవార్డును గెలుచుకున్న భారతీయుడు ఎవరు... (రవి కన్నన్)

20)రైల్వే బోర్డ్ ఆఫ్ ఇండియాకు సారథ్యం వహించిన మొదటి మహిళ ఎవరు....(జయ వర్మ సిన్హా)

21)ఆగస్టులో, UPI లావాదేవీల సంఖ్య ఏ మైలురాయిని సాధించింది....(5 బిలియన్)

22)ధోల్‌పూర్-కరౌలీ' భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఇటీవల ఆమోదించబడిన టైగర్ రిజర్వ్.....(రాజస్థాన్)

23) ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఏ రాష్ట్రం/UT అమలు చేస్తుంది....(తమిళనాడు)

24)రాఫెల్ నాదల్ ఏ భారతీయ టెక్నాలజీ బ్రాండ్‌కు అంబాసిడర్‌గా ఎంపికయ్యాడు....(ఇన్ఫోసిస్)

25)ప్రపంచంలో మొట్టమొదటి 'స్పాట్‌లెస్ జిరాఫీ' ఏ దేశంలో జన్మించింది....(USA)

- డా.శ్రీధర్

డెల్టాశిల్పి ఆర్థర్ కాటన్

వర్తమానాన్ని పరిపూర్ణంగా అనుభవించటానికి, భవిష్యత్తును మహత్తరంగ తీర్చిదిద్దుకోవటానికి ఒకసారి వెనక్కి తిరిగి చూడాలి. దానినే చరిత్ర అంటాం. ఎందరో జన్మిస్తారు. అందరూ మరణిస్తారు. కానీ కొందరే జన హృదయాల్లో శాశ్వతంగా ఉండిపోతారు.

ప్రజల సుఖసంతోషాలకు తన జీవిత సర్వస్వాన్ని వినియోగించి, శ్రమించిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్.

నీటి వనరులె జాతి సిరులని జనుల కోసమె బ్రతికిన కారణజన్ముడు కాటన్ ఇది నీవు పెట్టిన దీపమే!... అని ప్రశంసింపబడి, నిత్య గోదావరీ స్నాన పుణ్యదోయా మహామతిః స్మరమ్యాంగ్లదేశీయం కాటనుం, తం భగీరథమ్ అని ప్రాతఃకాలంలో ప్రార్థనా శ్లోకంగా నిలిచిన మహనీయుడు ఆయన. డెల్టా శిల్పి, నదీ మాతృక బ్రహ్మ అయిన విదేశీయుడు, హృదయం గల సదయుడు కాటన్ గురించి గుమ్ములూరు సత్యనారాయణ గారు రచించిన 410 పేజీల గ్రంథమిది. 1975 నాటికి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులుగా శ్రీ బలుసు ప్రభాకర బుచ్చి కృష్ణ సత్యనారాయణరావు గారు అధ్యక్షులుగా ఉన్నారు. వారి ఆలోచన కార్యరూపమే ఈ గ్రంథం. సర్వారాయ షుగర్స్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో గ్రంథాలను ప్రచురించారాయన. పార్లమెంటు సభ్యులుగా రాజమహేంద్రవర ప్రాంతానికి సేవలందించారు.

27 చాప్టర్స్ లో గోదావరి జననం, కాటన్ జీవితం, కుటుంబం, డెల్టా శిల్పిగా తొలి విజయం, నిర్మాణాలు, నీటి కాలువలు, నిర్మాణస్వరూపాలు, గోదావరి జిల్లాల నైసర్గిక స్వరూపం వంటి విషయాలతో ఒక సమగ్ర సమాచారాన్ని అందించే గ్రంథంగా తీర్చిదిద్దారు.

ప్రఖ్యాత ఇంజనీర్ అప్పటి జల విద్యుత్ శాఖ కేంద్ర మంత్రి కానూరు లక్ష్మణరావు గారు ముందుమాటలో... వృధాగా సముద్రంలో కలిసిపోతున్న నీటిని ఆనకట్టలు కట్టి, నిలుపుదల చేసి ప్రజలు సుఖంగా సిరిసంపదలతో వర్ధిల్లేటట్లుగా చేసిన సౌభాగ్యశీలి కాటన్ మహాశయుడు. ఆయన చేపట్టిన మహత్కార్యాల ప్రయోజనాన్ని పొందిన భారతీయ ప్రజలే కాకుండా యువతరానికి చెందిన భావి ఇంజనీర్లు కాటన్ మహాశయుని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

డెల్టాశిల్పి - ఆర్థర్ కాటన్
Arthur Cotton
- గుమ్మలూరు సత్యనారాయణ

ఈ అరుదైన గ్రంథాన్ని కపిలేశ్వరపురం శ్రీసర్వారాయ ట్రస్ట్ వారు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు గారికి అందించినప్పుడు వారు విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో దాతలు సమర్పించిన పుస్తకభాండగారం "నన్నయభారతి"లో దీనిని విద్యార్థులకు పరిశోధకులకు అందుబాటులో ఉంచారు. సందర్శకులు ఈ గ్రంథాన్ని పరిశీలించవచ్చు.

విద్యా కళాశాలకు ఐ.సి.ఎస్.ఎస్.ఆర్ మేజర్ ప్రాజెక్ట్

ADIKAVI NANNAYA UNIVERSITY
RAJAMAHENDRAVARAM

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ లోని ఆదివాసీల పాత్ర అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, న్యూఢిల్లీ మేజర్ ప్రాజెక్టు కు విశ్వవిద్యాలయ విద్యా కళాశాల అధ్యాపకులు ఎంపికయ్యారని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. బుధవారం యూనివర్సిటీలో ప్రాజెక్ట్ డైరెక్టర్, విద్యాకళాశాల ప్రిన్సిపాల్ డా.కె. సుబ్బారావు, కోడైరెక్టర్స్ డా.ఆర్.ఎస్. వరహాలదొర, డా.ఆర్. సాంబశివరావు, డా.జె.రాజమణి లను వీసీ అభినందించి ప్రాజెక్ట్ పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆదివాసీలపై చారిత్రకమైన పరిశోధన జరిపి నేటి సమాజానికి తెలియజేయాలన్నారు. ఆదివాసి జీవన స్థితిగతులపై విస్తృతమైన పరిశోధన విశ్వవిద్యాలయాల్లో జరగాలన్నారు. డా.కె.సుబ్బారావు మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో ఆదివాసియులు పాత్ర అనే అంశంపై చాలా తక్కువ పరిశోధనలు మాత్రమే జరిగాయని దీనికి సంబంధించిన సమాచారం అంతర్జాలంలో గానీ, విశ్వవిద్యాలయాల గ్రంథాలయాల్లో గాని పూర్తి స్థాయిలో అందుబాటులో లేదన్నారు. ఐ.సి.ఎస్.ఎస్.ఆర్ ద్వారా రూ.10 లక్షలు ప్రాజెక్టుకు కేటాయించారని, రెండేళ్ళ కాలపరిమితలో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా విస్తృతమైన పరిశోధన చేసి చారిత్రక పరమైన ఆధారాలతో నివేదిక తయారుచేసి పరిశోధకులకు, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.కె.సుబ్బారావు, డా.ఆర్.ఎస్ వరహాలదొర, డా.ఆర్.సాంబశివరావు, డా.జె. రాజమణి పాల్గొన్నారు.

SUCCESSION LIST OF VICE CHANCELLORS

వీసీ ఆచార్య కె.పద్మరాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ డిఈఈ మధు